తెలుగు దినపత్రిక డైనమిక్ ఎడిషన్ 11pm

డైలీ రిపోర్ట్

DAILY REPORT

ఎడిటర్: బక్క రవీందర్

మంగళవారం 27, ఆగస్టు 2024


## హైదరాబాద్‌లో భారీగా డ్రగ్స్ సీజ్.. నైజీరియా మహిళ సహా నలుగురు అరెస్టు



**హైదరాబాద్:** హైదరాబాద్‌లోని బోయిన్‌పల్లి పరిధిలో పోలీసులు భారీగా డ్రగ్స్ పట్టుబడ్డాయి. పక్కా సమచారంతో రెక్కీ నిర్వహించిన పోలీసులు 8.5కిలోల ఎఫిటమిన్ డ్రగ్స్ స్వాధీనం చేసుకున్నారు. దీని విలువ రూ.8.5 కోట్లు ఉంటుందని చెప్పారు. ముగ్గురు నిందితులను అరెస్టు చేశామని, వారి నుంచి ఒక కారు, 3 సెల్‌ఫోన్లు సీజ్ చేశామన్నారు.

**రాజేంద్రనగర్‌లో..** రాజేంద్రనగర్‌లో భారీగా డ్రగ్స్‌ను పట్టుకున్నారు. 50 గ్రాముల ఎండీఎంఏ, 25 గ్రాముల కొకైన్‌ను స్వాధీనం చేసుకున్నారు. వీటిని బెంగళూరు నుంచి తీసుకొచ్చి హైదరాబాద్‌లో విక్రయిస్తున్నట్లు గుర్తించారు. నైజీరియాకు చెందిన మహిళను అరెస్టు చేశామని, మరో నలుగురు పారారయ్యారని చెప్పారు. దంపతులతోపాటు మరో ముగ్గురు కలిసి డ్రగ్స్ విక్రయిస్తున్నట్లు తెలుస్తున్నది.

# ప్రాణాలను హరిస్తున్న...

# ఎవరెస్ట్ పరిశ్రమ



- ఎవరెస్ట్ ఆర్గానిక్ పరిశ్రమల చట్టాలను ఉల్లంఘిస్తోంది.
- విచ్చల విడిగా గాలిలో చెరువుల్లో కాలుష్యాన్ని వెదజల్లుతోంది.
- విషపూరితమవుతున్న పరిసర ప్రాంతాలు.
- పరిశ్రమ యాజమాన్యం ఇష్టారీతిన నిర్వహణ
- గత కొన్ని సంవత్సరాలుగా ఎవరెస్ట్ పరిశ్రమ స్థానికులకు శాపంగా మారింద?
- పరిశ్రమ వెదజల్లుతున్న కెమికల్స్ వల్ల స్థానిక ప్రజలు తరచూ అనారోగ్యాల పాలవుతున్నారు?




**సంగారెడ్డి ప్రతినిధి,ఆగస్టు 26 (డైలీ రిపోర్ట్) :** ఎవరెస్ట్ ఆర్గానిక్ కంపెనీ విష కాలుష్యం వేదజల్లు తున్నట్లు అనేక ఫిర్యాదులు వస్తున్న.. సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవడం లేదని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఇక ఉపాధి కోసం తప్పనిసరి పనిచేసే కార్మికుల పరిస్థితి ఎలా ఉంటుందో ఊహించుకుంటునే భయమేస్తుంది. కనీస అససరాలైన కార్మికులకు మాస్క్, హెల్మెట్, గ్లౌజు,బూట్లు అందించడం లేదని కార్మికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత అధికారులు అమ్యామ్యాలకు అలవాటు పడి చేతులు తడుముకుని వెళ్లుపోతున్నారనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. పొలుష్యన్ కంట్రోల్ బోర్డు నోటీసులతో సరిపెట్టకుండా.. కఠిన చర్యలు తీసుకొని ఉంటే పరిస్థితి మెరుగ్గా ఉండేదని స్థానికులు ఆగ్రహం వ్యక్తంచేస్తున్నారు. పరిశ్రమలు, కార్మిక శాఖల అధికారులు తరచూ తనిఖీలు చేపట్టి ఎప్పటికప్పుడు కట్టడి చేపడితే కాలుష్యం నియంత్రించవచ్చని అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. కానీ సంబంధిత అధికారులు అటుగా వెళ్లిన పట్టించుకోవడం లేదని స్థానికులు మండిపడుతున్నారు.



## గుట్టు చప్పుడు కాకుండా.... కార్మికుడి మృతదేహాన్ని తరలించి..

సదాశివపేట మండలం ఆరూరు గ్రామ శివారులో గల ఎవరెస్ట్ ఆర్గానిక్ పరిశ్రమలో సోమవారంనాడు కార్మికునిగా పనిచేస్తున్న ఒరిస్సాకు చెందిన ప్రతాప్ 40 సం,అనే వ్యక్తి అకస్మాత్తుగా పరిశ్రమలోని వాసనకు కళ్ళు తిరిగి క్రింద పడి చనిపోయాడని తోటి కార్మికులు తెలిపారు. వెంటనే గుట్టు చప్పుడు కాకుండా యాజమాన్యం ప్రైవేట్ అంబులెన్స్ లో మృతదేహాన్ని తరలించరూ.పరిశ్రమలో వాసనకు పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ ఈ పరిశ్రమని మూసివేయాలని ఆదేశాలు జారీ చేసినప్పటికీ పట్టించుకోని ఎవరెస్ట్ పరిశ్రమ యాజమాన్యం.కనీస భద్రత ప్రమాణాలు లేకుండా ఫ్యాక్టరీ నిర్వహణ ఫలితంగా కార్మికుల మృతి చెందాడని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికీ ఇలా ఇంకా ఎంతమంది చనిపోయారు అని అనుమానం వ్యక్తం చేస్తున్న స్థానికులు.పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది..

